ప్రజాజ్యోతి

వరంగల్

ములుగు,మహబూబాబాద్, జనగామ, జయశంకర్ భూపాలపల్లి, వరంగల్, హన్మకొండ

ఆదివారం 27-04-2025

పేజీలు : 8

భూ సమస్యల పరిష్కారానికి

# భూభారతి చట్టం..


## పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి



7

ఆత్మకూరు, ఏప్రిల్ 26 (ప్రజాజ్యోతి):

భూ సమస్యల పరిష్కారానికి భూభారతి చట్టం దోహద పడుతుందని పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి తెలిపారు. శనివారం ఆత్మకూరు మండల కేంద్రంలో నిర్వహించిన భూ భారతి చట్టం పై అవగాహన కల్పించారు. ఈ సదస్సులో పాల్గొన్న ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి, హనుమకొండ జిల్లా కలెక్టర్ ప్రావీణ్య, తదితరులు పాల్గొన్నారు. భూ సమస్యలు పరిష్కరించేందుకు భూభారతి చట్టాన్ని రాష్ట్ర ప్రభుత్వం తీసుకువచ్చిందని పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి అన్నారు.



## బిఆర్ఎస్ రజితోత్సవ

# సభకు సర్వం సిద్ధం


### దారులంతా గులాబీ మయం

### ఎల్కతుర్తి వరకు ఎక్కడ చూసినా గులాబీ మయం

**భీమదేవరపల్లి ఏప్రిల్ 26 ప్రజాజ్యోతి**

వరంగల్ జిల్లా ఎల్కతుర్తిలో నేడు జరగనున్న బీఆర్ఎస్ రజతోత్సవ సభను వేడుకగా నిర్వహించేందుకు పార్టీ సిద్ధమైంది. పల్లెపల్లె నుంచి కూడా గులాబీ దండు ఇప్పటికీ కదిలింది. పాదయాత్రలు, ఎడ్ల బండ్లు మీద ఇప్పటికే బయలుదేరారు. సుమారు పది లక్షల మంది వరకు వస్తారన్ని అంచనాతో వేదిక వద్ద ఏర్పాట్లు చేస్తున్నారు. ఎండలు, ఉష్ణోగ్రతలు బారిన పడకుండా జాగ్రత్తలు తీసుకుంటున్నారు. వరంగల్ జిల్లాలో ఇప్పటికే 40 డిగ్రీ సెల్సియస్ ఉష్ణోగ్రతలు నమోదవుతున్నాయి. ఎండలోనూ ఎవరూ రాకుండా నీడపట్టున ఉండి మధ్యాహ్నం మూడు గంటలకు వేదిక వద్దకు వచ్చేలా నాయకులు తమ కార్యకర్తలకు సూచిస్తున్నారు. సాయంత్రం ఐదు గంటలకు బీఆర్ఎస్ అధినేత,ప్రస్తుత ప్రతిపక్ష నేత కే. చంద్రశేఖర్ రావు (కేసీఆర్) నేరుగా హెలికాప్టర్ ద్వారా సభప్రాంగణానికి చేరుకుంటారు. గులాబీ రంగుతో మండలాల లోని గ్రామాలు ముస్తాబయ్యాయి.బీఆర్ ఎస్ ప్రతి ప్రాత్మకంగా నిర్వహిస్తున్న 25 సంవత్సరాల రజతోత్సవ సభను పండుగ కార్యక్రమంగా ఘనంగా నిర్వహించేందుకు పార్టీ వరంగల్ ఉమ్మడి జిల్లా నేతలు అహర్నిశలు కృషి చేస్తున్నారు. 1,200 ఎకరాల్లో సభా సభ వేదికను ఏర్పాటు చేశారు. సభ వేదికపై 500 మంది కూర్చునేవిధంగా వేదికను సిద్దం చేశారు. వీఐపీ గ్యాలరీకి లక్ష కుర్చీలను ఏర్పాటు చేశారు. సభకు పది లక్షల మంది ప్రజలు హాజరయ్యేందుకు అవకాశం ఉందని నేతలు అంచనాలు వేస్తున్నారు. రాష్ట్రం. నలుమూలల నుండి భారీ ఎత్తున సభకు వస్తారని ఇప్పటికే ముమ్మర ఏర్పాటు చేస్తున్నారు.సభకు వచ్చేందుకు కావాల్సిన రవాణా ఏ ర్పాట్లు పూర్తి చేశారు. సభ నిర్వహణలో ఎలాంటి లోటుపాట్లు లేకుండా అన్ని కార్యక్రమాలు పూర్తిచేశారు. ఈ బహిరంగ సభలో సభ వేదికకు 300 ఎకరాలు, సభా స్థలికి 900 ఎకరాలు, పార్కింగ్ కు 800 ఎకరాల స్థలాలు కేటాయించి అందుకు సంబంధిం చిన ఏర్పాటు పూర్తి చేశారు. మహిళలకు ప్రత్యేక గ్యాలరీలు మహిళలకు ప్రత్యేక గ్యాలరీలను ఏర్పాటు చేశారు. వచ్చిన ప్రజలకు ఎండ తీవ్రత తగలకూడదనే ఉద్దేశంతో కూలర్లు, వాటర్ ప్యాకెట్లు, మజ్జిగ ప్యాకెట్లను పది లక్షల మందికి పంపిణీకి సిద్ధం చేస్తున్నారు. సభను సజావుగా నిర్వహించేందుకు 2,000 మంది వలంటీర్లను నియమించనున్నారు. వచ్చిన ప్రజలకు 1,200 టాయిరెట్స్ ను నిర్మించారు. 1200 వైద్య శిబిరాలు, 23 ఎల్సీడీలు, రెండు పెద్ద ఎల్సిడీలు, రెండు సెంటర్ లైటింగ్లు ఏర్పాటు చేశారు.






# బిఆర్ఎస్ సభను విజయవంతం చేద్దాం..

- తెలంగాణ ఆత్మ గౌరవాన్ని కాపాడదాం...

- తెలంగాణ అంటేనే బిఆర్ఎస్... బిఆర్ఎస్ అంటేనే తెలంగాణ.. - సభను పరిశీలించిన తన్నీరు హరీష్ రావు

6 లో..

హనుమకొండ జిల్లా ప్రతినిధి ఎల్కతుర్తి. ఏప్రిల్ 26, ప్రజా జ్యోతి.

ఎల్కతుర్తి లో జరగబోయే బిఆర్ఎస్ రజతోత్సవ సభను మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే తన్నీరు హరీష్ రావు, హనుమకొండ జిల్లా అధ్యక్షులు దాస్యం వినయ్ భాస్కర్, ఎమ్మెల్యేలు పల్ల రాజేశ్వర్ రెడ్డి, కౌశిక్ రెడ్డి, మాజీ ఎంపీ బోయినపల్లి వినోద్ కుమార్, మాజీ ఎమ్మెల్యే వోడితల సతీష్ కుమార్, ఎమ్మెల్సీలు తక్కలపల్లి రవీందర్రావు, పోచంపల్లి శ్రీనివాస్ రెడ్డి, బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్, మాజీ మంత్రులు, మాజీ ఎమ్మెల్యేలు, మాజీ ఎమ్మెల్సీలు, మాజీ కార్పొరేషన్ చైర్మన్లు పాల్గొన్నారు.



# భూ వివాదాల పరిష్కారానికి భూ భారతి చట్టం

**-జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ**



**మహాముత్తారం,ఏప్రిల్ 26. ప్రజాజ్యోతి**

భూ వివాదాల పరిష్కారానికి భూ భారతి చట్టం ఉపయోగపడుతుందని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ తెలిపారు.శనివారం మండలంలోని బోర్లగూడెం రైతు వేదికలో నిర్వహించిన భూ భారతి నూతన రెవెన్యూ చట్టం అవగాహన సదస్సుకు జిల్లా కలెక్టర్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.ఈ సందర్భంగా భూ భారతి చట్టంలోని సెక్షన్లు, వాటి వివరాలను రైతులకు పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా అవగాహన కల్పించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ధరణిలో రికార్డుల నిర్వహణ లేదని, ఇప్పుడు భూ భారతి చట్టం ద్వారా రికార్డుల నిర్వహణ ఒక్కగా నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ఆధార్ కార్డు లాగా భూమి కలిగిన ప్రతి రైతుకు భూధార్ కార్డు జారీ చేయనున్నారని తెలిపారు. గతంలో ఏదైనా సమస్య పరిష్కారం కాకుంటే అప్పీల్ చేసేందుకు అవకాశం లేదని సివిల్ కోర్టుకు వెళ్లాల్సిన అవసరం ఉండేదని,కానీ భూ భారతి చట్టంలో రెండెంచల అప్పీల్ వ్యవస్థ ఉందని అన్నారు.ప్రతి అంశం భూ భారతి పోర్టల్ ఉంటుందని, ఎవరైనా వారి భూములకు సంబంధించిన వివరాలను పరిశీలించుకోవచ్చని తెలిపారు. భూమి హక్కుల రికార్డు నిర్వహణతో ఎవరు భూమికి యజమానో స్పష్టత ఉంటుందని వివరించారు. భూమి హక్కుల రికార్డులు భూ భారతి పోర్టల్ లో అందుబాటులో ఉంటాయని,ఎవరైనా భూ హక్కుల రికార్డు సర్టిఫైడ్ కాపీ కావాలంటే భూ భారతిలో ఉన్న ఫారంలో పది రూపాయల ఫీజు చెల్లించి దరఖాస్తు చేయాలని, తహసీల్దార్ సర్టిఫైడ్ కాపీ జారీచేస్తారని తెలిపారు. భూ రికార్డుల నిర్వహణ ఉండటం వల్ల భూ లెక్కలు పక్కాగా అమలు చేయబడతాయని సూచించారు.ఈ సందర్భంగా రైతులు అడిగిన సందేహాలు, సమస్యలకు ఆయన సమాధానాలు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో రెవెన్యూ అదనపు కలెక్టర్ అశోక్ కుమార్, కాటారం సబ్ కలెక్టర్ మయాంక్ సింగ్, మండల ప్రత్యేక అధికారి వేముకటేశ్వర్లు, తహసీల్దార్ దండు శ్రీనివాస్, ఎంపీడీఓ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే పై అనుచిత వ్యాఖ్యలు వెనక్కి తీసుకోవాలి

**వర్ధన్నపేట ఏప్రిల్ 26 (ప్రజా జ్యోతి):**

వర్ధన్నపేట అభివృద్ధి ప్రధాత అలుపెరుగని ప్రజాసేవకుడు నియోజకవర్గ ఎమ్మెల్యే కె ఆర్ నాగరాజు. ఆపద అనగానే అక్కున చేర్చుకుని ఎటువంటి సమస్యలైనా పరిష్కరించే నాయకున్ని సోషల్ మీడియా పరంగా బి ఆర్ యస్ పార్టీ నాయకుడు రాకేష్ నాయక్ చేసిన అనుచిత వాఖ్యలని వెంటనే వెనక్కి తీయనుకోవాలని, లేని యెడల తీవ్ర మూల్యం చెల్లిచుకోక తప్పదని మాదిగ జె ఏ సి రాష్ట్ర నాయకులు నియోజకవర్గ కేంద్రం అంబేద్కర్ సెంటర్ వద్ద మీడియా సమావేశంలో హెచ్చరించారు. ఈ సందర్భంగా మురళి మాట్లాడుతూ... కే ఆర్ నాగరాజు స్వరాష్ట్రీయుడు కాదనడం రాకేష్ మూర్?త్వానికి ప్రతీక అని, నక్సలైట్లని మట్టునపెట్టాడని, అనడం ఎంతవరకు సమంజసం అని అన్నారు. తన వృత్తి ధర్మం పాటించి. పై అధికారుల మన్ననలు పొంది ఎన్నో అవార్డ్ లు సాధించిన ఘనత కే ఆర్ నాగరాజు కి మాత్రమే దక్కిందని, అందుకే బి ఆర్ యస్ ప్రభుత్వం సైతం అరుదైన గౌరవం ఇచ్చి ప్రసంసించిన రోజులు మరువద్దని, అన్నారు. నియోజకవర్గం లో ప్రజా సేవయే ముఖ్య ఉద్దేశంగా ఎమ్మెల్యే గా నామినేషన్ వేసిన నాటినుండి ఊరు ఊరు వాడ వాడ తిరుగుతూ, ప్రజా సమస్యలు తెలుసుకుని మీకు అన్ని విధాలుగా అండగా నేనుంటానని హామీ ఇచ్చి ప్రజల పక్షాన నిలువగా ధీవించిన నియోజకవర్గ ప్రజలు అఖండ నీరాజనాలు పలికి విజయాన్ని అందించారన్నారు.ఇదే నియోజకవర్గం లో రెండు పర్యాయాలు ప్రాతినిధ్యం వహించి రాష్ట్రంలో ఒకసారి 90వేల మెజారిటీ, మరోసారి 90వేల పై చిలుకు మెజారిటీ సాధించిన వ్యక్తి పై ప్రజాశిస్సులతో ఎవరు ఊహించని అత్యధిక మెజారిటీ సాధించిన ఘనత ఎమ్మెల్యే కి మాత్రమే సాధ్యమైందని, అన్నారు. నమ్ముకున్న నియోజకవర్గ ప్రజల నమ్మకాన్ని వమ్ముచేయకుండా కాంగ్రెస్ ప్రభుత్వం




అధికారంలోకి రాగానే ఎటువంటి నిధులు ప్రకటించకున్నా స్వయాన సొంత నిధులతో వర్ధన్నపేట చెక్ డ్యాం, బండౌతపురం నుండి కొనారెడ్డి చెరువు వరకు సొంతంగా పూడిక తీత తీయించి, కష్టకాలంలో ఉన్న రైతులకి సకాలంలో నీరందించిన సహృదయుడు ఎమ్మెల్యే అని,అంతే కాకుండా నియోజకవర్గం లోని ఊర్లలో మరెన్నో పనులు చేసిన ఎమ్మెల్యే నాగరాజుని,ఇలా ఎన్నో ప్రజా అవసరాల పనులు చేయించిన మంచి మనసున్న మహనీయున్ని పట్టుకుని, చెప్పరాని కారు కూతలు కూసిన బి ఆర్ యస్ నాయకుని పై తక్షణమే కఠిన చర్యలు తీయనుకోవాలని పసునూరి మురళి మీడియా ముఖంగా తెలియజేశారు. రాకేష్ ఎమ్మెల్యే పై చేసిన అనుచిత వాఖ్యలని తక్షణమే ఉపసంహరించుకోవాలని లేని యెడల నియోజకవర్గ ప్రజలు తగిన బుద్ధి చెబుతారని మాదిగ జె ఏ సి రాష్ట్ర నాయకులు పసునూరి మురళి డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో మురళి వెంట డి ఎస్ యస్ యస్ రాష్ట్ర అధ్యక్షులు తుమ్మల కుమారస్వామి, ఎమ్ ఆర్ పి యస్ నాయకులు పసునూరి కృష్ణ, సంకేత్, సాయిలు, రాములు, కొండేటి శ్రీకాంత్ కొండేటి అశోక్,ఆరెల్లి అయ్యప్ప. బరిగెల హరీష్,నియోజకవర్గ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## జాబ్ మేళాను సద్వినియోగం చేసుకోండి : జిల్లా ఉపాధి కల్పన అధికారి : పి. సాహితి

**జనగామ జిల్లా ప్రతినిధి, ఏప్రిల్ 26 (ప్రజాజ్యోతి) :**

జిల్లా ఉపాధి కల్పనా కార్యాలయము జనగామ జిల్లా వారి ఆధ్వర్యంలో ఈనెల 29-04-2025 మంగళవారం రోజున ప్రైవేటు జాబ్స్ కొరకు జాబ్ మేళా నిర్వహించబడునని నిరుద్యోగ యువతి, యువకులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని జిల్లా ఉపాధి కల్పన అధికారి పి. సాహితి శనివారం తెలిపారు. ద

ముత్తూట్ మైక్రోఫిన్ లిమిటెడ్ కంపెనీలో ప్లేస్ మెంట్స్ రిలేషన్షిప్ ఆఫీసర్స్ కొరకు ఇంటర్వ్యూలు జరుగుతాయని, అర్హత మరియు ఆసక్తి గల జనగామ జిల్లా మరియు ఉమ్మడి వరంగల్ నిరుద్యోగ యువతీ యువకులు తమ బయోడాటా లేదా రెస్యూములతో పాటు, విద్యార్హత సర్టిఫికెట్స్ జిరాక్స్ కాపిలతో ఉదయం 10.30 గం.లకు జరుగు జాబ్ మేళాకు హాజరు కావలసిందిగా జిల్లా ఉపాధి కల్పనా అధికారి పి.సాహితి తెలిపారు. వివరాల కొరకు జె.గీత, సీనియర్ అసిస్టెంట్, ఫోన్ నెంబర్.7995430401, సంప్రదించాలని తెలిపారు. స్థలం జనగామ కలెక్టర్ కార్యాలయ సముదాయము సమావేశపు గది ఎస్-8 లో నిర్వహించనున్నట్లు తెలిపారు.

# బిఆర్ఎస్ రజతోత్సవ సభను విజయవంతం చేయాలి

**బిఆర్ఎస్ కార్మిక శాఖ మండల అధ్యక్షులు నేరెళ్ల రామకృష్ణగౌడ్**



**టేకుమట్ల ఏప్రిల్ 26 ప్రజాజ్యోతి న్యూస్**

చలో వరంగల్ ఎలుకతుర్తి లో ఆదివారం 27న జరిగే బిఆర్ఎస్ 25 వ అవిర్భావ రజతోత్సవ సభకు టేకుమట్ల మండలం నుంచి యువకులు, ఉద్యమ కారులు, ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని బిఆర్ఎస్ కార్మికశాఖ మండల అధ్యక్షులు నేరెళ్ల రామకృష్ణగౌడ్ కోరారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, తెలంగాణ రాష్ట్ర సాధనలో,రాష్ట్ర అభివృద్ధిలో తెలంగాణ ఉద్యమ పార్టీ అయినా బిఆర్ఎస్ పార్టీ పాత్ర మరువలేనిదని కొనియాడారు.ప్రతి ఇంటికి కెసిఆర్ సంక్షేమ పతకాలు అందించినట్లు గుర్తు చేస్తూ,ప్రతి ఇంటి నుండి ఒకరు కేసీఆర్ సభకు రావాలని కోరారు. త్వరలోనే తెలంగాణకు మంచి రోజులు వస్తాయని రాబోయే రోజులలో బిఆర్ఎస్ పార్టీ అధికారంలోకి వస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు.

## తెలంగాణ రాష్ట్ర ప్రజలందరూ సుభిక్షంగా ఉండాలి..!

**-శ్రీ శివశక్తి పీఠం చారిటబుల్ ఫౌండేషన్ ట్రస్ట్ చైర్మన్ శివసాంబరాజు(గురూజీ)**

**-శనిత్రయోదశి మాసశివరాత్రి రెండు కలిసి రావడం మహావిశేషం..**

**వరంగల్,ఏప్రిల్26(ప్రజాజ్యోతి):**



తెలంగాణ రాష్ట్ర ప్రజలందరూ సుభిక్షంగా ఆయురారోగ్యాలతో సుఖశాంతులతో శ్రీ శివశక్తి పీఠం శివ సామ్రాజ్ యాదవ పాదనాచార్య శివాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి,భక్తులకు ఆశీర్వాదం ఇవ్వడం జరిగింది.శనివారం రోజున శ్రీ రాజరాజేశ్వర దేవస్థానం నల్లబెల్లి మండలం మేడపల్లి (రాంపూర్),శ్రీ శివశక్తి పీఠం చారిటబుల్ ఫౌండేషన్ ట్రస్ట్ చైర్మన్,శ్రీ శివసాంబరాజు గురూజీ(యాదవ పాదాచార్య,శివలింగ మఠం)ఆధ్వర్యంలో శని త్రయోదశి మాసశివరాత్రి రెండు కలిసి రావడం మహావిశేషమని శివాలయంలో శివుడికి రుద్రాభిషేకం శని భగవానునికి తైలాభిషేకం నల్ల నువ్వులతో అభిషేకము చేయడం జరిగింది.అదేవిధంగా శ్రీ రాజరాజేశ్వర స్వామి దేవస్థానంలో కొలువై ఉన్నటువంటి శ్రీ అభయాంజనేయస్వామికి పంచామృతభిషేకం చందనభిషేకం మహారతి శివాలయంలో ప్రత్యేకమైన పూజలు హోమాలు ఘనంగా నిర్వహించారు

## నూతన గృహప్రవేశానికి ముఖ్యఅతిథిగా ఝాన్సీ రెడ్డి



**కొడకండ్ల రూరల్, ఏప్రిల్ 26 (ప్రజాజ్యోతి):**

సురేష్ నాయక్ నిర్మించిన నూతన గృహ ప్రవేశానికి శనివారం ముఖ్యఅతిథిగా పాలకుర్తి కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి ఝాన్సీ రాజేందర్ రెడ్డి హాజరై ఆశీర్వదించారు. ఈ సందర్భంగా ఝాన్సీ రెడ్డి మాట్లాడుతూ ఇన్నలుగా వీచి మీ సొంత ఇంటి కల లు నెరవేర్చుకునేలా నూతన గృహంలో తలపెట్టిన అన్ని పనులలో విజయం సాధించాలని ఆశిస్తూ నూతన ఇంట్లో అడుగుపెడుతున్న శుభ సందర్భంగా మీకు అంతా మంచి జరగాలని కోరుకుంటూ మీ ఈ కష్టాలన్నీ తీరిపోయి మరిన్ని సుఖ సంతోషాలతో గడపాలని కోరుకుంటూ ధరావత్ రోజా - సురేష్ నాయక్ దంపతులకు నూతన గృహప్రవేశ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు, పాలకుర్తి నియోజకవర్గం నాయకులు, మండల అధ్యక్షులు, యూత్ నాయకులు, సీనియర్ నాయకులు, మహిళా నాయకులు, మండల సోషల్ మీడియా కోఆర్డినేటర్లు, గ్రామ పార్టీ అధ్యక్షులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

# భూ భారతి సమగ్ర చట్టం ప్రతీ ఒక్కరు అవగాహన కలిగి ఉండాలి

**జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్**



**జనగామ జిల్లా ప్రతినిధి, ఏప్రిల్ 26 (ప్రజాజ్యోతి) :**
భూభారతి చట్టం సమగ్ర చట్టం అని దీనిపై ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలని జిల్లా కలెక్టర్ రిజ్వాన్ భాషా షేక్ అన్నారు. శనివారం జనగామ పట్టణం లోని గాయత్రి గార్డెన్ లో భూ భారతి చట్టం పైన రైతులకు అవగాహన సదస్సు ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సదస్సు కు కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ హాజరై అదనపు కలెక్టర్ రోహిత్ సింగ్ తో కలిసి ముందుగా జ్యోతి ప్రజ్వలన చేసి సదస్సు ను ప్రారంభించారు. ముందుగా పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా భూ భారతి చట్టం మీద రెవెన్యూ అధికారులు రైతులకు అవగాహన కల్పించారు. ఆ తర్వాత కొందరు రైతులు తమ సమస్య ల పరిష్కారం గురించి కలెక్టర్ ని అడగగా భూ భారతి ద్వారా వారి వారి సమస్య లను ఎలా పరిష్కరించ వచ్చో కలెక్టర్ వివరించారు. సందేహాల నివృత్తి అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ భూ భారతి చట్టం సమగ్ర చట్టమన్నారు. దీని పై ప్రతీ ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలన్నారు. ధరణి చట్టంలో అప్పీల్ వ్యవస్థ లేదని కోర్ట్ లను ఆశ్రయించాల్సి వచ్చేదని కానీ భూ భారతి చట్టం లో ఉన్న అప్పీల్ వ్యవస్థ ద్వారా దాదాపు జిల్లా పరిధిలోనే సమస్యలు పరిష్కారం అవుతాయన్నారు. ధరణి లో ప్రతీ దరఖాస్తు కలెక్టర్ ల వద్దకే వచ్చేదని కానీ భూభారతి ద్వారా తహసీల్దార్, ఆర్డీఓ వద్దే సమస్య లకు పరిష్కారం దొరుకుతుందన్నారు. మే చివరి లోగ ప్రతీ గ్రామానికి రెవెన్యూ అధికారులు వచ్చి భూ సమస్య లపై ప్రజల నుండి దరఖాస్తులను స్వీకరిస్తరన్నారు. స్వీకరణ అనంతరం విచారణ జరిపి భూ భారతి ద్వారా అట్టి సమస్య లను పరిష్కరిస్తారన్నారు. భూ భారతి చట్టం ద్వారా వారసత్వ భూముల విచారణకి సంబందించి రిజిస్ట్రేషన్ డాక్యూమెంట్ లో ఆ భూమి వారికి ఎలా వచ్చిందో సంబంధిత వివరాలు, సర్వే మ్యాప్ పొందు పరచడం జరుగుతుందన్నారు. తద్వార భవిష్యత్ లో ఎలాంటి సమస్య లు రావన్నారు. పాస్ బుక్ లో కూడా మ్యాప్ ఉంటుందని దీని ద్వారా భవిష్యత్ లో ఆ భూమి ని కొనాలన్న అమ్మాలన్న చాలా సులభమన్నారు. త్వరలో గ్రామ పరిపాలన అధికారి గ్రామాలలో అందుబాటులో ఉంటారని వారి ద్వారా ప్రతీ భూ సమస్య తమ దృష్టి కి వస్తాయన్నారు. ఆన్లైన్ లోనే కాకుండా అఫ్ లైన్ లో కూడా రెవెన్యూ రికార్డ్ లను భద్ర పరుస్తాన్నారు. తెల్ల కాగీతం మీద భూమి కొని రిజిస్ట్రేషన్ కోసం దరఖాస్తు చేసుకున్న, సాద బైనామా దరఖాస్తు లకు భూ భారతి ద్వారా ఉపశమనం కలుగుతుందన్నారు. వ్యవసాయేతర భూములకు ప్రాపర్టీ కార్డు ఇవ్వడం జరుగుతుందన్నారు. దీని వల్ల వారు లోన్ పొందడం, మరెన్నో ప్రయోజనాలు చేకూరుతాయన్నారు ఈ సదస్సు లో ఆర్డీఓ గోపీరామ్, తహసీల్దార్ హుస్సేన్, రైతులు పాల్గొన్నారు.

# గప్పలు కొట్టే పిట్టలదొర మళ్లీ వస్తున్నాడు

**- భారతీయ జనతా పార్టీ జిల్లా అధ్యక్షులు గంట రవికుమార్**




**వరంగల్ సిటీ, ఏప్రిల్ 26 (ప్రజాజ్యోతి):**
ఉద్యమం పేరు చెప్పి సెంటిమెంటుతో పదేళ్లు అధికారం అనుభవించారే తప్ప కెసిఆర్ వరంగల్ కు చేసిన అభివృద్ధి శూన్యం అని బిజెపి జిల్లా అధ్యక్షుడు గంటా రవికుమార్ అన్నారు. శనివారం వరంగల్ చౌరస్తాలోని ఓ ఫంక్షన్ హాల్ లో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో గంట రవికుమార్ మాట్లాడుతూ మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ ఏ ముఖం పెట్టుకొని వరంగల్ కు వస్తున్నారో చెప్పాలన్నారు. బిఆర్ఎస్ నేతలు అధికారాన్ని అడ్డుపెట్టుకొని భూకబ్జాలు చేశారు తప్ప అభివృద్ధి చేయలేదు. అందుకే వరంగల్ నగరంలో సభ పెడితే ఫెయిల్ అవుతుందని కరీంనగర్, సిద్దిపేట బార్డర్లో పెట్టుకుంటున్నారు. ఎల్కతుర్తిలో సభ పెట్టి చలో వరంగల్ అని పిలుపునియ్యడం సిగ్గుచేటు. వరంగల్ కు మాస్టర్ ప్లాన్ అమలుచేయకుండా పదేండ్లు అభివృద్ధిని అడ్డుకొని 50 ఏళ్లు నగరాన్ని వెనక్కి నెట్టిన నీచపు చరిత్ర బిఆర్ఎస్ పార్టీదని దుయ్యబట్టారు. ప్రతి ఏడాది వరంగల్ కు 300 కోట్లు ఇస్తామని ప్రజలను మోసం చేసిన పార్టీ బి.ఆర్.ఎస్ పార్టీ. 2014 సం.లో మడికొండలో జరిగిన సభలో మీరే కదా ఏడాదిలోపు డబుల్ బెడ్ రూమ్ లు కట్టించి యాటపోతు కోసి, కల్లు గుడాలతో గృహప్రవేశాలు చేస్తామన్నది. వరంగల్లోని పేదలకు డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు కట్టిస్తామని ఇవ్వకుండా ప్రచారం చేసిన పార్టీ బిఆర్ఎస్. అండర్ గ్రౌండ్ డ్రైనేజీ, అంతర్గత రోడ్లు అంటూ ఆకాశాన్ని తాకే హామీలు ఇచ్చిన బిఆర్ఎస్ పార్టీ ఒక్క హామీ కూడా నెరవేర్చలేదు. 2023 ఎన్నికల ముందు 750 కోట్లతో అభివృద్ధి పనుల శంకుస్థాపనకు కొబ్బరికాయ కొట్టిన కేటీఆర్ ఎక్కడ నీ అభివృద్ధి అని ప్రశ్నించారు. కాకతీయుల ఘన చరిత్ర కలిగిన ఓరుగల్లు మహానగరాన్ని చిన్నచూపు చూశారన్నారు. సిద్దిపేటను అభివృద్ధి చేసుకోవడం కోసం వరంగల్ నిధులను మళ్లించిన దరిద్రపు పార్టీ బిఆర్ఎస్. ఉమ్మడి వరంగల్ ను 6 ముక్కలు చేసి, నగరాన్ని రెండు ముక్కలు చేసిన నీచపు చరిత్ర బిఆరెస్ ది. కేంద్ర ప్రభుత్వం ఎయిర్పోర్ట్ మంజూరు చేసిన భూసేకరణ చేయకుండా అడ్డుకున్న పార్టీ టిఆర్ఎస్. సైనిక్ స్కూల్, హెచ్ ఆర్ డి రీసెర్చ్ ఇన్స్టిట్యూట్ లాంటి కేంద్ర ప్రభుత్వ విద్యాసంస్థలకు భూమి కేటాయించకుండా అడ్డుకున్న పార్టీ బి ఆర్ ఎస్ అని అన్నారు. వరంగల్లోని వ్యాపారులను అన్ని వర్గాల ప్రజలను ఇబ్బందులకు గురిచేసిన పార్టీ బిఆర్ఎస్ ఏ ముఖం పెట్టుకొని వరంగల్ సమీపంలో సభ పెడుతున్నారో వరంగల్ ప్రజలకు సమాధానం చెప్పాలి. బిఆర్ఎస్ పార్టీ పైన కెసిఆర్ పైన ప్రజలు అప్రమత్తంగా ఉండాలి మరోసారి మోసం చేయడానికి వస్తున్నాడు. రైతులను నిండా ముంచి ధరణి పేరుతో రైతులను ఆగం చేసిండు కేసీఆర్. కెసిఆర్ ఎక్కడ సభ పెట్టిన ఆ భూములు కబ్జాలకు గురయ్యాయి. గతంలో హనుమకొండ ప్రకాశ్ రెడ్డి పేటలో కావచ్చు హైదరాబాద్ లోని కొంగరకలంలో కావచ్చు అదే జరిగింది. ఇప్పుడు ఎలుకతుర్తి సమీప గ్రామాల రైతులకు కూడా అప్రమత్తంగా ఉండాలి. చదును చేసిన భూముల్లో హద్దులు జరిపిన బిఆర్ఎస్ నేతలు గద్దలై వాలుతారని అన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కుసుమ సతీష్, రత్నం సతీష్ షా, వన్నాల వెంకటరమణ, బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శిలు బాకం హరిశంకర్, డాక్టర్ గోగుల రాణా ప్రతాప్ రెడ్డి, జిల్లా ఉపాధ్యక్షులు మాచర్ల దీన్ దయాల్, గడల కుమార్, కోశాధికారి కూచన క్రాంతి కుమార్, అధికార ప్రతినిధులు ఆడెపు వెంకటేష్, శ్రీరంగం సాగర్, ఎస్సీ మోర్చా జిల్లా అధ్యక్షులు పోలేపాక మార్టిన్ లూథర్, బిజెపి శివనగర్ మండల అధ్యక్షులు మహమ్మద్ రఫీ, బిజెపి నాయకులు రామిని సుమన్, ముంద్రాతి వెంకటేశ్వర్లు మరియు తదితరులు పాల్గొన్నారు.

# మధ్యాహ్నమైన తేరువని అగ్రికల్చర్ ఆఫీస్

**మహాముత్తారం,ఏప్రిల్ 26. ప్రజాజ్యోతి**



మండలం అగ్రికల్చర్ ఆఫీస్ మధ్యాహ్నం వరకు ఆఫీసుకు తాళాలు తీయలేదు. దూర ప్రాంతాల నుండి వచ్చే గ్రామ ప్రజలు అగ్రికల్చర్ ఆఫీస్ వచ్చి తాళం వేసి ఉండడాన్ని చూసి వెనుదిరిగారు. అగ్రికల్చర్ ఆఫీసర్ సంబంధిత అధికారులపై జిల్లా కలెక్టర్ తక్షణమే స్పందించి సంబంధిత అధికారులపై సస్పెండ్ చేయాలని మండల రైతులు కోరారు.

## ‘రజతోత్సవ జాతర”..కు సంగెం నుండి

# కదిలిన గులాబీ సైన్యం..!

**- దప్పు దరువుతో ఉత్సాహపరిచిన చల్లా ధర్మారెడ్డి**

**- ప్రభబండిని ప్రారంభించిన పరకాల మాజీ ఎమ్మెల్యే**



**సంగెం,ఏప్రిల్26(ప్రజాజ్యోతి):**
ఎల్కతుర్తిలో జరగబోయే బిఆర్ఎస్ పార్టీ రజతోత్సవ మహాసభ సందర్భంగా మండల కేంద్రంలో బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ప్రభ బండిని శనివారం ఉదయం పరకాల మాజీ శాసనసభ్యులు చల్లా ధర్మారెడ్డి కొబ్బరికాయ కొట్టి ప్రారంభించారు.ఈ సందర్భంగా పరకాల మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి మాట్లాడుతూ..బీఆర్ఎస్ రజతోత్సవ సభకు ప్రతి గడప నుంచి పెద్ద ఎత్తున తరలివెళ్లి బీఆర్ఎస్ సత్తా చాటుదామని కార్యకర్తలకు పిలుపునిచ్చారు.కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన 16 నెలల కాలంలోనే ప్రజల్లో తీవ్ర వ్యతిరేకత ఏర్పడిందని తెలిపారు.పదేండ్ల బీఆర్ఎస్ పాలనలో ప్రజలు ఎలాంటి ఇబ్బందులు లేకుండా సంతోషంగా జీవనం సాగించేలా అప్పటి ముఖ్యమంత్రి కేసీఆర్ చర్యలు చేపట్టినట్టు గుర్తుచేశారు.ఏ గ్రామానికి వెళ్లినా ప్రజలు మళ్లీ కేసీఆర్ పాలన కోరుకుంటున్నారని చెప్పారు.పార్టీ కోసం పనిచేస్తున్న కార్యకర్తలకు మంచి భవిష్యత్తు ఉంటుందని తెలిపారు.సొంత ప్రయోజనాల కోసం పార్టీని వదిలిపోయే వాళ్ల గురించి ఆలోచించాల్సిన అసరంలేదని తెలిపారు.గ్రామాల్లో బీఆర్ఎస్ హయాంలో చేపట్టిన అభివృద్ధి పనులు తప్ప,కాంగ్రెస్ ప్రభుత్వం కొత్తగా చేసిందేమి లేదని చెప్పారు.మేడారం జాతరను తలపించేలా ఎల్కతుర్తి సభ ఉంటుందని అన్నారు.సభకు వచ్చే వాహనాల కోసం1,200ఎకరాల్లో పార్కింగ్ సదుపాయం ఏర్పాటు చేసినట్టు తెలిపారు.సభకు వచ్చే ఎలాంటి ఇబ్బందులు లేకుండా అన్ని ఏర్పాట్లు చేసినట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ మండల అధ్యక్షులు పసునూరి సారంగపాణి,మాజీ జెడ్పిటీసీ గుడా సుదర్శన్ రెడ్డి,మాజీ ఎంపిపి కక్కేర్ల సధానందం గౌడ్,మాజీ సర్పంచులు,మాజీ ఎంపిటీసీలు యూత్ నాయకులు,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



# జమ్మూ కాశ్మీర్ పెహల్గం ఉగ్రముఖ దాడిలో ఆసువులు బాసిన వారికి నివాళి

**వరంగల్ తూర్పు ఏప్రిల్ 26 ప్రజాజ్యోతి**
జమ్మూకాశ్మీర్ పెహల్గాంలో టూరిస్టులపై జరిగిన ఉగ్రదాడి ఘటన భారత దేశ ప్రజలను కలచివేసింది. మృతుల కుటుంబాలకు భారతదేశ ప్రజలందరూ ప్రగాఢ సానుభూతి తెలియజేస్తున్న రు. ఈ ఉగ్రదాడిలో గాయపడ్డ వారు త్వరగా కోలుకోవాలని దేవుడిని ప్రార్థిస్తున్నా%శీ%. ఈ ఘాతుకానికి ఒడిగట్టిన ఉగ్రవాదానికి ఊతమిస్తున్న పాకిస్తాన్ కు భారత ప్రభుత్వం మన సైనికులు గట్టి గుణపాఠం చెప్పి తీరుతుందని, ఈ ఉగ్రదాడి బాధితులందరికీ ప్రభుత్వం మరియు భారతదేశ పౌరులందరూ అండగా నిలుస్తుందని ముష్కరుల దాడిలో అసువులు బాసిన 27 పౌరులందరికీ ప్రగాఢ సంతాపాన్ని ప్రకటించాలని ఈరోజు మన వరంగల్ కూరగాయల మార్కెట్ ఆధ్వర్యంలో 26-4-2025 శనివారం సాయంత్రం 5 గంటలకు




మన వరంగల్ కూరగాయల మార్కెట్ ఆవరణలో కొవ్వొత్తుల ర్యాలీ నిర్వహించి మన ప్రగాఢ సానుభూతి తెలియజేయాలని కోరుకుంటున్నాము ఇట్టి కార్యక్రమం లో వరంగల్ కూరగాయల మార్కెట్ వ్యాపారస్తులు తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ ప్రజల గొంతుగా బీఆర్ఎస్ పార్టీ

**బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు మోతే కరుణాకర్ రెడ్డి**

**గణపురం ప్రజాజ్యోతి ఏప్రిల్ 26**
తెలంగాణ ప్రజల గొంతుగా బీఆర్ఎస్ పార్టీ పుట్టిందని బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు మోతే కరుణాకర్ రెడ్డి అన్నారు. శనివారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ అదే స్ఫూర్తితో గత పదేండ్లలో తెలంగాణను సస్యశ్యామలంగా తీర్చిదిద్దిన ఘనత కేసీఆర్‌కే దక్కుతుందని కొనియాడారు. తెలంగాణ రాష్ట్ర సాధనతోనే నీళ్లు, నిధులు, నియామకాల్లో జరుగుతున్న వివక్ష నుంచి తప్పించుకోవచ్చని, అప్పుడు అభివృద్ధి సాధ్యమని నమ్మి కేసీఆర్ 2001లో టీఆర్ఎస్ పార్టీని స్థాపించారని తెలిపారు. పార్టీ స్థాపించినప్పటి నుంచి ఎన్నో అవమానాలను



తట్టుకుంటూ తెలంగాణ వాణిని వినిపించారని అన్నారు. తెలంగాణ ప్రజల గొంతుకై పాలకులతో కొట్లాడి రాష్ట్రాన్ని సాధించిన మహానేత కేసీఆర్ అని కొనియాడారు. స్వరాష్ట్రాన్ని సాధించిన పదేండ్లలోనే అభివృద్ధి, సంక్షేమాలతో దేశంలోనే అగ్రగామి రాష్ట్రంగా అభివృద్ధి చేసిన ఘనత కేసీఆర్‌కే దక్కుతుందన్నారు. ఇంతటి ఘన చరిత్ర కలిగిన బీఆర్ఎస్ పార్టీ రజతోత్సవానికి మండలం నుంచి భారీ సంఖ్యలో నాయకులు, కార్యకర్తలు తరలి వెళ్లేలా అందరం సమన్వయం చేసుకుంటూ బయలుదేరి వెళ్లి చలో వరంగల్ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.

# రజతోత్సవ సభను విజయవంతం చేద్దాం

**- గ్రామాల నుంచి ప్రజలు కార్యకర్తలు భారీగా తరిలి తరలిరావాలన్న సిందే రామోజీ**



**కొడకండ్ల రూరల్ ఏప్రిల్ 26 (ప్రజా జ్యోతి):**
ఈనెల 27వ తేదీన బీఆర్ఎస్ తలపెట్టిన రజతోత్సవ సభకు బోడోనికుంట తండా గ్రామం నుంచి పార్టీ నాయకులు, కార్యకర్తలు భారీగా తరలిరావాలని కొడకండ్ల మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు సిందే రామోజీరావు పిలుపునిచ్చారు. శనివారం మండలంలోని బోడోనికుంట తండాలో గ్రామంలో గ్రామ స్థాయిల కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడారు.తెలంగాణ రాష్ట్ర సాధనే ధ్యేయంగా కేసీఆర్ టీఆర్ఎస్ పార్టీని స్థాపించి సకల జనులను చైతన్యం చేసి చావుదాకా వెళ్లి స్వరాష్ట్రాన్ని సాధించారని గుర్తుచేశారు. కొట్లాడి సాధించుకున్న తెలంగాణ రాష్ట్రాన్ని పదేండ్ల కేసీఆర్ పాలనలో దేశంలోనే నెంబర్‌వన్‌గా నిలిచిందని చెప్పారు. తాగు, సాగునీరు, రోడ్లు, తండాలను గ్రామ పంచాయతీలు చేయడం, ప్రజలు అడగని ఎన్నో పథకాలను తీసుకొచ్చి తెలంగాణను రోల్‌మాడల్‌గా తీర్చిదిద్దిన ఘనత కేసీఆర్‌కు దక్కుతుందన్నారు. అన్నిరంగాల్లో అభివృద్ధి సాధించిన రాష్ట్రాన్ని కాంగ్రెస్ పార్టీ చేతగాని పాలనతో దివాలా తీయాల్సిన పరిస్థితులు నెలకొన్నాయన్నారు. అమలుకు సాధ్యం కాని ఆరు గ్యారెంటీల దొంగ మాటలు చెప్పి నేడు వాటిని నెరవేర్చడం చేతగాక ప్రజలను మభ్యపెడుతూ కాలం వెల్లదీస్తున్నారని మండిపడ్డారు. రుణమాఫీ పూర్తికాక బ్యాంకుల చుట్టూ తిరుగుతున్నారన్నారు. ఏడాదిన్నర కావొస్తున్నా రైతుభరోసా ఒకే దఫా అది కూడా ఎవరికీ సరిగా రాలేదన్నారు. రైతులను రేవంత్‌రెడ్డి నట్టేట ముంచారని మండిపడ్డారు.అభివృద్ధిని గాలికొదిలేసి కేసీఆర్, బీఆర్ఎస్ నేతలపై కక్ష పూరిత చర్యలకు పాల్పడడం కాంగ్రెస్ అసమర్థ పాలనకు నిదర్శనమన్నారు. ఈ నెల 27వ(నేడు) తేదీన బోడోనికుంట తండా గ్రామం నుంచి ప్రజలు,కార్యకర్తలు భారీగా తరలి వచ్చి రజతోత్సవ సభను విజయవంతం చెయ్యాలని పిలుపునిచ్చారు .అలాగే అన్ని మండలాలకు చెందిన వాహనాలు ఉదయం 9గంటలకు చౌరస్తాకు రావాలని ఆయన కోరారు. ఈ సభ కాంగ్రెస్ పార్టీకి చెంపదెబ్బ కావాలని కోరారు. అనంతరం కార్యక్రమానికి సంబంధించిన పోస్టర్‌ను ఆవిష్కరించారు. కార్యక్రమంలో గ్రామ టిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు సోములు నాయక్,గ్రామ మాజీ సర్పంచ్ సోమాని, గ్రామ మాజీ ఉపసర్పంచ్, గ్రామ కార్యకర్తలు అభిమానులు ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# కొవ్వొత్తులతో శాంతి ర్యాలీ

**గణపురం ప్రజాజ్యోతి ఏప్రిల్ 26**



గణపురం మండల కేంద్రంలో కాశ్మీర్ ఉగ్రదాడిలో మరణి ంచిన వారికోసం శనివారం సాయంత్రం బిసి ఎస్సీ ఎస్టీ మైనార్టీ బహుజన సంఘాల ఆధ్వర్యంలో కొవ్వొత్తుల ర్యాలీ నిర్వహించి వారి ఆత్మలకు శాంతి చేకూరాలని పాకిస్తాన్ ఖబర్దార్ అని నినాదాలతో భారీగా ర్యాలీ చేయడం జరిగింది ఈ కార్యక్రమంలో బీసీ సంక్షేమ సంఘం వరంగల్ జిల్లా ఉపాధ్యక్షులు బత్తిని శివ శంకర్ గౌడ్ అంబేద్కర్ యువజన సంఘం మండల అధ్యక్షులు శనిగరపు రాజేందర్ ఎస్సీ ఎస్టీ స్టేట్ వైస్ చైర్మన్ దూడపాక శంకర్ రిటైర్డ్ ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్షులు బోనాల రాజమౌళి అంబేద్కర్ సంఘం గ్రామ కమిటీ అధ్యక్షులు తిక్క సంపత్ కసిరెడ్డి వెంకటరామిరెడ్డి ఇమ్మడి వెంకటేశ్వర్లు దూడపాక దుర్గయ్య దూడపాక అఖిల్ చిలువేరు ఉదయాకర్ పోశాల మహేష్ మూల రఘు తిక్క రాధాకృష్ణ రత్నం కృష్ణ శనిగరపు ఆనందం శ్రీకాంత్ ఎస్ కే యూసఫ్ శ్రీనివాస్ రామకృష్ణ కొమురయ్య సామెల్ సంపత్ సురేష్ తదితరులు పాల్గొన్నారు

**వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించిన**

# ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు

**గణపురం ప్రజాజ్యోతి ఏప్రిల్ 26**



శనివారం ఉదయం భూపాలపల్లి నియోజకవర్గం గణపురం మండలంలోని బస్వరాజుపల్లి, పరశురాంపల్లి, ధర్మారావుపేట, నగరంపల్లి, మైలారం, లక్ష్మారెడ్డిపల్లి గ్రామాలల్లో పీఏసీఎస్, ఐకేపీ, ఓడిసిఎంఎస్, మ్యాక్స్ సొసైటీ ల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు. అనంతరం ఆయా గ్రామాల్లో ఎమ్మెల్యే మాట్లాడారు. రైతులు మద్దతు ధర పొందాలంటే ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాలకే వరి ధాన్యాన్ని తీసుకురావాలన్నారు. దళారులను నమ్మి మోసపోకుండా జాగ్రత్తపడాలని రైతులకు సూచించారు. ధాన్యం తీసుకురాబోతున్న రైతులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా నిర్వాహకులు తగిన ఏర్పాట్లు చేయాలని ఎమ్మెల్యే అక్కడున్న వివిధ శాఖల అధికారులకు ఆదేశించారు. కొనుగోలు ప్రక్రియ సాఫీగా సాగేలా అధికారులు ప్రతిరోజూ పర్యవేక్షణ చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే వెంట పీఏసీఎస్ చైర్మన్, ప్రజాప్రతినిధులు, పలువురు కాంగ్రెస్ పార్టీ నేతలు, వివిధ శాఖల అధికారులు,కార్యకర్తలు, రైతులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

# ఉగ్ర మూకల దాడుల్లో అమరులైన కుటుంబాలకు తండావాసుల ప్రగాఢ సంతాపం



**చెన్నారావుపేట ఏప్రిల్26( ప్రజా జ్యోతి)**
చెన్నారావుపేట మండలం ఖాదర్ పేట గ్రామ శివారు సూర్యాపేట తండాలో ధరావతు రఘు ఆధ్వర్యంలో జమ్ము కాశ్మీర్ పహాల్గాం ప్రాంతంలో కుటుంబ సభ్యులతో ఆనందంగా గడుపుతున్న పర్యాటకులపై విచక్షణారహితంగా కాల్పులు జరిపి 28 మందిని పొట్టన పెట్టుకున్నా తీవ్రవాదుల దుషర్యను తండావాసులు ఖండించారు. ఉగ్రవాద దాడి ఘటనపై తండా ప్రజలు రోడ్డుపై జాతీయ జెండాలతో నిరసన తెలిపి ప్రగాడ సానుభూతి వ్యక్తంజేశారు. ఇంతటి దారుణానికి పాల్పడిన కిరాతకులను పట్టుకొని శిక్షించాలని తండావాసులు అన్నారు. అక్కడ పోలీసులు భద్రత దళాలు కేంద్ర ప్రభుత్వం ఆధీనంలో ఉన్నాయి. ఇటువంటి దారుణమైన నేరాలకు పాల్పడే వారిని కఠినంగా శిక్షించాలని పేర్కొన్నారు. కేంద్ర ప్రభుత్వం ఒక్కొక్క కుటుంబానికి కోటి రూపాయల నష్టపరిహారం ఇవ్వాలని కోరారు. అనంతరం తండాప్రజలు మరణించిన వారి కుటుంబాలకు ఆత్మకు శాంతి కలగాలని మౌనం పాటించి నివాళు లర్పించారు.

# సామాజిక సేవకు గౌరవం.. రాపాక శ్రీశైలం కు డాక్టరేట్



**దేవరుప్పుల ఏప్రిల్ 26, (ప్రజాజ్యోతి):** దేవరుప్పుల మండలంలోని సింగరాజుపల్లి గ్రామానికి చెందిన ప్రముఖ సామాజిక సేవా కార్యకర్త రాపాక శ్రీశైలం చేస్తున్న సేవలను గుర్తించి హెచ్‌ఎస్సి యూనివర్సిటీ (నాటా యూఎస్ఏ) హైదరాబాద్ వారు గౌరవ డాక్టరేట్ అవార్డు ప్రధానం చేశారు. యూనివర్సిటీకి చెందిన డాక్టర్ ఆనంద్, డాక్టర్ ప్రసాద్ ల చేతుల మీదుగా శనివారం డాక్టరేట్ అవార్డు అందుకున్నారు. ఈ సందర్భంగా డాక్టరేట్ పట్టా పొందిన రాపాక శ్రీశైలం మాట్లాడుతూ గతంలో అనియత విద్యా కేంద్రంలో కొన్ని సంవత్సరాలుగా ఉపాధ్యాయుడిగా సేవలందించానని, ఏపిస్స్ స్వచ్ఛంద సంస్థలో మహిళా సాధికారత దిశగా దేవరుప్పుల చేర్యాల స్టేషన్ ఘన్పూర్ మండలాలలో బ్రాంచ్ మేనేజర్ గా విధులు నిర్వర్తించి మహిళా ఆర్థిక అభివృద్ధికి తోడ్పాటు అందించడం జరిగిందని, తెలంగాణ ఉద్యమ సమయంలో ప్రముఖ ఉద్యమకారుడుగా గుర్తింపు పొందానని, ఎమ్మార్పీఎస్ ఉమ్మడి జిల్లా అధ్యక్షుడిగా ఉన్నప్పుడు దళితులపై జరుగుతున్న దాడులు, దౌర్జన్యాలను ఖండించి ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ యాక్ట్ వాడుకుని ఎంతోమంది అభాగ్యులకు న్యాయం జరిగే దిశగా కృషి చేయడం జరిగిందని, మహనీయుల ఆలోచన విధానంలో కులాంతర వివాహం చేసుకొని ఆదర్శంగా నిలిచానని, సామాజిక సేవా కార్యక్రమాలలో ముందుండి అనేక రకాల సేవా కార్యక్రమాల్లో పాల్గొని పేరు ప్రఖ్యాతులు పొందినందుకుగాను హెచ్‌ఎస్సీ యూనివర్సిటీ హైదరాబాద్ వారు నేను చేసిన సేవను గుర్తించి గౌరవంగా డాక్టరేట్ అవార్డు ప్రధానం చేయడం ఎంతో సంతోషంగా ఉందని, ఈ అవార్డు మరెన్నో సేవా కార్యక్రమాలు చేయడానికి స్ఫూర్తిని అందిస్తుందని నాకు అవార్డు రావడానికి సహకరించిన యూనివర్సిటీ వారికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలుపుతున్నానని అన్నారు.

# లోప పోషణ లేని పిల్లలు గా తీర్చిదిద్దడం అందరి బాధ్యత



**జనగామ, కొడకండ్ల ఏప్రిల్ 26 (ప్రజాజ్యోతి) :** పుట్టిన పిల్ల వాడు లోప పోషణ లేని బిడ్డగా తీర్చిదిద్దడం, ఆరోగ్యమైన బిడ్డను సమాజానికి అందించడం అందరం బాధ్యత వహించాలని మండల స్పెషల్ ఆఫీసర్ బి. రవీందర్ అన్నారు, శనివారం ఐసిడిఎస్ కొడకండ్ల ప్రాజెక్ట్ స్థాయిలో పోషణ పక్షం ముగింపు కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మండల స్పెషల్ ఆఫీసర్ రవీందర్ హాజరై మాట్లాడుతూ పుట్టిన పిల్ల వాడు లోప పోషణ లేని బిడ్డగా తీర్చిదిద్దడం, ఆరోగ్యమైన బిడ్డను సమాజానికి అందించడం అందరం బాధ్యత వహించాలన్నారు, లోప పోషణ లేని ఆరోగ్యవంతులుగా తీర్చిదిద్దడానికి అంగన్వాడీ టీచర్ సేవలు వెలకట్టలేనిది కొనియాడారు. కొడకండ్ల ఆయుర్వేదం డాక్టర్ ప్రీతి మాట్లాడుతూ ఒక గర్భిణీ స్త్రీ మూడు నెలల నుండి పిల్లవాడు రెండు సంవత్సరాల వరకు ఉన్న దశను అత్యంత కీలకమని ఈ దశలో తల్లి తీసుకునే పౌష్టిక ఆహారం మంచి అలవాట్లు చాలా ముఖ్యమని తద్వారానే పిల్లవాడి ఆరోగ్యం, మంచి భవిష్యత్తు ఉంటుందని ఈ దశలోనే పాలు గుడ్లు ఆకుకూరలు వంటి పౌష్టిక ఆహారాలను తీసుకుంటే పిల్లవాడు అనారోగ్యం బారిన పడకుండా మంచి ఆరోగ్యవంతుడిగా పుట్టడం వలన సమాజానికి మంచి బిడ్డను అందించిన వారమవుతామని తెలిపారు. సిడిపిఓ సత్యవతి మాట్లాడుతూ అంగన్వాడీలో అందించే సేవలను అందరు సద్వినియోగం చేసుకోవాలని అంగన్వాడీ పనితీరును మెరుగుపరచాలని పిల్లల సంఖ్యను పెంచాలని లోప పోషణ ఉన్న పిల్లల్ని గుర్తించి ఎన్ఆర్ సి కి రిఫర్ చేయాలని అంగన్వాడి టీచర్లకు సూచించారు. ఈ కార్యక్రమంలో శ్రీ మంతాలకు చీరలు స్వర్ణ దామోదర్ రెడ్డి ప్రధానం చేశారు. అక్షరాభ్యాసం, అన్న ప్రసన్న, గ్రాడ్యుయేషన్ డే, కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పోషణ అభియాన్ కోఆర్డినేటర్ నేతి సోమయ్య, ఐసిడిఎస్ సూపర్వైజర్లు సరళ, సావిత్రి, తహర బేగం, శ్రీదేవి మల్లీశ్వరి ఝాన్సీ రాణి, హబ్ శారద, పవిత్ర, అంగన్వాడి టీచర్లు, ఆశా కార్యకర్తలు, గర్భిణీలు, బాలింతలు, కిశోర బాలికలు హెడ్మాస్టర్ ప్రభాకర్, రవీందర్, మనోహర్ తదితరులు పాల్గొన్నారు.

# రేగుల తండా హత్య కేసులో నేరస్తుని అరెస్టు



**జనగామ, కొడకండ్ల ఏప్రిల్ 26 (ప్రజాజ్యోతి) :** ఈనెల 20న మండలంలోని రేగులతండా గ్రామానికి చెందిన గుగులోతు శ్రీను (48)ని కత్తితో పొడిచి హత్య చేసిన నేరస్థుడు గుగులోతు జయరాం (జైత్ రాం) (42) ను పోలీసులు అరెస్టు చేశారు. పాలకుర్తి సిఐ మహేందర్ రెడ్డి తెలిపిన వివరాల ప్రకారం మృతుడు గుగులోతు శ్రీను మండలంలోని రేగుల తండాలో వ్యవసాయం చేసుకుంటూ భార్యా పిల్లలతో నివసిస్తున్నాడు. అదే గ్రామానికి చెందిన నిందితుడు గుగులోతు జయరాం అతని భార్య పిల్లలతో కలిసి 20 సంవత్సరాల క్రితం బ్రతుకుతెరువు కోసం హన్మకొండకు వెళ్లి అక్కడే వాచ్మెన్ గా ఉంటూ కూలి పని చేస్తుండేవాడు, ఐదు నెలల క్రితం ఫైనాన్స్ లో ఆటో తీసుకొని నడుపుకుంటున్నాడు. మృతుడు గుగులోతు శ్రీను, నిందితుడు గుగులోతు జయరాం ఇండ్లు రేగుల తండాలో పక్కపక్కనే ఉండడం వలన మృతుడు గుగులోతు శ్రీనుకు సంబంధించిన ఎద్దులను, నిందితుడు జయరామ్ ఇంటి వెనకాల దారిలో మృతుడు శ్రీను కట్టివేస్తూ ఉండేవాడు. ఈ విషయంలో ఇద్దరు మధ్య తగాదాలు ఏర్పడ్డాయి. దీంతో గుగులోతు శ్రీనును చంపి తన స్థలం జోలికి ఎవరూ రాకుండా ఉండాలని నిర్ణయించుకొని సరైన సమయం కోసం వేచి చూశాడు నిందితుడు జయరాం. సరియైన సమయం కోసం వేచి చూసిన జయరాం ఈనెల 20న రెడ్డి కాలనీలోని తన ఇంటి నుండి శ్రీను ను చంపడానికి ముందే సిద్ధం చేసుకున్న కత్తిని తీసుకొని తన ఆటోలో బయలుదేరి రేగుల తండాకు చేరుకున్నాడు. అదే రోజు రాత్రి 10:15 నిమిషాల సమయానికి వెంట తెచ్చుకున్న కత్తితో గుగులోతు శ్రీను చాతిపై ఇతర చోట్ల పొడిచాడు. వెంటనే గుగులోతు శ్రీను గట్టిగా అరిచేసరికి ఇంట్లో వాళ్ళు లేవటంతో భయపడి అతను తీసుకొచ్చిన ఆటోలో పారిపోయాడు. నేరస్తుడు జయరాం మృతుడు శీను ను చంపడానికి ఉపయోగించిన ఆటో మరియు కత్తిని పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. ఈ కేసును చేదించడంలో జనగామ డీసీపీ రాజ మహేంద్ర నాయక్ పర్యవేక్షణలో, వర్ధపేట ఏసిపి అంబటి నరసయ్య ఆధ్వర్యంలో పనిచేసిన పాలకుర్తి సిఐ జి. మహేందర్ రెడ్డి, కొడకండ్ల ఎస్సై చింత రాజు, హెడ్ కానిస్టేబుల్ కే. రవీందర్ రెడ్డి, కానిస్టేబుల్లు కే.వెంకటేష్, ఎండి. ఇమ్రాన్, రఘుపతి, అశోక్, అరుణ్, శ్రీకాంత్, ఐ డి అసిస్టెంట్ సల్మాన్, లను డిసిపి రాజమహేంద్ర నాయక్ అభినందించారు.

## ఛాంబర్‌లలో వసతులను

# పునరుద్ధరించండి

- బల్దియా కమిషనర్ డా.అశ్విని తానాజీ వాకడే

- ప్రధాన కార్యాలయంలో గల పాత భవనం లోని ఛాంబర్ లలో క్షేత్ర స్థాయి పరిశీలన



**వరంగల్ సిటీ, ఏప్రిల్ 26 (ప్రజాజ్యోతి):** బల్దియా ప్రధాన కార్యాలయంలోని వివిధ విభాగాల ఛాంబర్ లలో దెబ్బతిన వివిధ వసతులను పునరుద్ధరించాల్సిన అవసరం ఉందని బల్దియా కమిషనర్ డా.అశ్విని తానాజీ వాకడే అభిప్రాయపడ్డారు. బల్దియా ప్రధాన కార్యాలయంలోని పాత భవనంలో గల వివిధ విభాగాల ఛాంబర్ లను కమిషనర్ శనివారం క్షేత్ర స్థాయిలో పరిశీలించి చేయాల్సిన ఏర్పాట్లపై ఇంజనీరింగ్ అధికారులకు తగు సూచనలు చేశారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ కార్యాలయాల్లో దెబ్బతిన్న ఫ్లోరింగ్ మరుగుదొడ్లు, నీటి సరఫరాను పునరుద్ధరించడం దెబ్బతిన్న కుర్చీలు టేబుల్స్ స్థానంలో కొత్తవాటిని సమకూర్చడం ఎలక్ట్రికల్ సంబంధ సమస్యలను పరిష్కరించడం అవసరమున్న ప్రాంతాల్లో కంప్యూటర్ ల ఏర్పాటు తదితర సమస్యలను గుర్తించి వెంటనే ఏర్పాటు చేసేలా చూడాలని కమిషనర్ ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో సి ఎం హెచ్ ఓ డా.రాజారెడ్డి, ఈ ఈ రవికుమార్, డి ఈ లు రాజ్ కుమార్, కార్తీక్ రెడ్డి, జేఓఓ లు సరిత, జగదీశ్వరి, సూపరిండెంట్ రావుల ఆనంద్, ఏఈ లు రాగి శ్రీకాంత్, నరేష్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రజల సమస్యలను ప్రభుత్వానికి తెలిపే విధంగా సోషల్ మీడియా పనిచేయాలి

**కాంగ్రెస్ నియోజకవర్గ ఇన్చార్జి అనుమండ్ల ఝాన్సీ రెడ్డి**

**పాలకుర్తి ఏప్రిల్26/ ప్రజా జ్యోతి**

ప్రజల సమస్యలు ప్రభుత్వం దృష్టికి తెలిపే విధంగా సోషల్ మీడియా పనిచేయాలని కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జి అనుమాండ్ల ఝాన్సీ రెడ్డి తెలిపారు. మండల కేంద్రంలోని క్యాంపు కార్యాలయంలో కాంగ్రెస్ పార్టీ సోషల్ మీడియా సమావేశం శనివారం నిర్వహించడం జరిగినది. ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా ఝాన్సీ రెడ్డి పాల్గొని మాట్లాడుతూ. రాష్ట్ర ప్రభుత్వం బడుగు బలహీన వర్గాల ప్రజల అభివృద్ధి కోసం అనేక సంక్షేమ కార్యక్రమాలు ప్రవేశపెట్టిందని, ప్రజల కోసం ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధిని ఓర్చుకోలేని ప్రతిపక్ష పార్టీలు ప్రజలను తప్పుదోవ పట్టించే ప్రయత్నం చేస్తూ తప్పుడు రాతలు రాస్తూ ప్రజల ఆలోచన విధానాన్ని తప్పుదోవ పట్టిస్తున్నారు. ప్రజలకు తప్పుడు సమాచారం ఇస్తున్న ప్రతిపక్ష నాయకులను కాంగ్రెస్ పార్టీ సోషల్ మీడియా ప్రతినిధులు సైనికుల అడ్డుకొని ప్రజలకు వాస్తవాలను తెలియజేస్తూ ఎప్పటికప్పుడు ప్రజల సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకురావాలని తెలిపారు. కాంగ్రెస్ పార్టీలో సోషల్ మీడియా పరంగా పనిచేస్తున్న ప్రతి ఒక్క కోఆర్డినేటర్ కి తప్పకుండా సముచిత స్థానం కల్పిస్తానని హామీ ఇచ్చారు. రానున్న స్థానిక ఎలక్షన్లలో ప్రభుత్వ పథకాలను. ప్రతి గడపకు చేరే విధంగా పనిచేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల సోషల్ మీడియా కోఆర్డినేటర్ గూడ రవీందర్ అన్ని గ్రామాల సోషల్ మీడియా కోఆర్డినేటర్లు పాల్గొన్నారు.



## నాంచారమ్మ దేవతను అధిక సంఖ్యలో వచ్చి

# భక్తులు మొక్కులు చెల్లించుకోవాలి

**- నాంచారమ్మ జాతర పనులను ప్రారంభించిన ములుగు జిల్లా ఆదివాసీ తెలంగాణ ఎరుకల సంఘం**

**ములుగు జిల్లా ప్రతినిధి (ప్రజా జ్యోతి):**
నాంచారమ్మ దేవతను అధికసంఖ్యలో వచ్చి భక్తులు మొక్కులు చెల్లించుకోవాలని ములుగు జిల్లా ఆదివాసీ తెలంగాణ ఎరుకలసంఘం నాయకులు పిలుపునిచ్చారు.ములుగు జిల్లా వెంకటాపూర్ మండలంలోని రామానుజాపూర్ గ్రామ సమీపంలోగల నాంచారమ్మ ఆలయ ప్రాంగణంలో తెలంగాణ ఆదివాసీ ఎరుకల సంఘం ములుగు జిల్లా ఆధ్వర్యంలో ఉత్సవ కమిటీ చైర్మన్ లోకిని రాజు ఆదేశాలమేరకు నాంచారమ్మ జాతర జరుపుటకు ఏర్పాట్లను ప్రారంభించారు.ఈ సందర్భంగా ములుగు జిల్లా అధ్యక్షుడు కేతిరి బిక్షపతి మాట్లాడారు.ములుగు జిల్లా వెంకటాపూర్ మండలం రామానుజాపురంలో 812 ఏండ్ల క్రితం కాకతీయ రాజులు నిర్మించిన ఎరుకల నాంచారమ్మ దేవాలయ నిర్మాణం,జాతర 12 మే 2025 వైశాఖ శుద్ధ పౌర్ణమి సోమవారం రోజున నాంచారమ్మ జాతర రంగ రంగ వైభవంగా డప్పు సప్పులతో తాళ మేలాలతో బోనాలతో శివసత్తులతో ఊరేగింపుగా అమ్మవారి జాతర జరపబడునని అన్నారు. నాంచారమ్మ జాతరకు ఆదివాసి ఎరుకల కులస్తులు నాంచారమ్మ భక్తులు అధిక సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని తెలంగాణ ఆదివాసీ ఎరుకల సంఘం రాష్ట్ర కమిటీ,తెలంగాణ



ఆదివాసీ ఎరుకల యువజన సంఘం రాష్ట్ర కమిటీ సభ్యులు పిలుపునిచ్చారు.ఈ జాతర కు రాష్ట్ర మంత్రి సీతక్క, జిల్లా కలెక్టర్,ఐటిడిఏ పిఓ లను ఆహ్వానించాలని నిర్ణయం తీసుకోవడం జరిగిందని అన్నారు.ఈ కార్యక్రమంలో ములుగు జిల్లా తెలంగాణ ఆదివాసీ ఎరుకల సంఘం ములుగు జిల్లా ఉపాధ్యక్షుడు పల్ల కొండ భాస్కర్,మేడ బంగారయ్య,సాళ్ళ బాబు, ప్రధాన కార్యదర్శి పల్లకొండ ఎల్లస్వామి,కోశాధికారి పాలకుర్తి సురేష్,సహాయ కార్యదర్శులు దేవర్ల పరమేష్,కేతిరి అశోక్ తదితరులు పాల్గొన్నారు.

# తప్పుడు పత్రాలు సృష్టించి భూమి అక్రమించాడు

**కరెంట్ ఫోల్స్ వేసి ఉన్న దారిని మూసివేసిన కబ్జా ఘనుడు**



**పాలకుర్తి, ఏప్రిల్ 26/ (ప్రజా జ్యోతి)**
మాజీ సర్పంచ్ భూ కబ్జాకోర్ అని, తప్పుడు పత్రాలు సృష్టించి భూమి అక్రమించాడని బాధితుడు గణపురం ప్రణయ్ శనివారం తహశీల్దార్ కార్యాలయం ముందు మీడియాతో మాట్లాడుతూ అన్నారు. మండల కేంద్రం పరిధిలోని తహశీల్దార్ కార్యాలయం ముందు ఉన్న మా తాత, తండ్రుల నుండి వారసత్వంగా వస్తున్న సర్వేనెంబర్ 538 లోని ఇనామ్ భూమిని మా తాత తండ్రులు ఎవరికి అమ్మలేదని, తప్పుడు పత్రాలను సృష్టించి యాకాంతారావు, పేరున మేము అమ్మినట్లు చూపిస్తూ భూమిని ఆక్రమించాడని అన్నారు. మేము మా భూమి లో నాగమయ్య గుడిని నిర్మించుకున్నామని, కొంత భూమిని ప్లాట్లు చేసి అమ్ముకున్నామని, ఇండ్ల నిర్మాణాలు కూడా జరిగాయని అన్నారు. ఆ ఇండ్లకు సొంతంగా రోడ్డు వేసుకుని సొంత ఖర్చులతో విద్యుత్ సరఫరా కోసం స్తంభాలను కూడా ఏర్పాటు చేసుకు న్నామని అట్టి రోడ్డు మూసివేసి, మా భూమి ని కబ్జి చేసిన, మాజీ సర్పంచ్ పై చట్ట రిత్యా చర్యలు తీసుకోవాలని మూసిన దారిని తెరిపించాలని శనివారం తహసిల్దార్ కార్యాలయంలో పిర్యాదు చేయడం జరిగిందని తెలిపారు. గ్రామ అభివృద్ధిలో భాగంగా రోడ్డుకు ఇరుపక్కల ఉన్న మట్టిని తెచ్చి అక్రమించిన మా భూమిలో కుప్పలు గా పోసి అట్టి మట్టిని అమ్ముకుంటున్నాడని తెలిపారు. మేము లేని సమయంలో మా భూమిని ఆక్రమించిన మాజీ సర్పంచ్ పై జిల్లా కలెక్టర్ గ్రీవెన్ సెల్ లో, ఎమ్మెల్యే యశస్విని రెడ్డి కి, కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జి హనుమాండ్ల ఝాన్సీ రాజేందర్ రెడ్డి లకు ఫిర్యాదు చేస్తామని అన్నారు. ఏ పార్టీ అధికారంలో ఉంటే ఆ పార్టీలో చేరి స్వ లాభం చూసు కుంటాడని తన రాజకీయ లబ్దికోసం పార్టీ లు మారదం అతని నైజం అని అన్నారు. త్వరలో తన కబ్జాల చిట్టా విప్పుతామని అన్నారు. ఈ సందర్భంగా ప్రణయ్ తో నాగరాజు, శంకర్, బారతి బాయి, భవానీ బాయి లు ఉన్నారు.

# బిఆర్ఎస్ సభను విజయవంతం చేద్దాం..

**సభను పరిశీలించిన తన్నీరు హరీష్ రావు..**

**హనుమకొండ జిల్లా ప్రతినిధి**
**ఎల్కతుర్తి, ఏప్రిల్ 26, ప్రజా జ్యోతి.**
ఎల్కతుర్తి లో జరగబోయే బిఆర్ఎస్ రజతోత్సవ సభను మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే తన్నీరు హరీష్ రావు, హనుమకొండ జిల్లా అధ్యక్షులు దాస్యం వినయ్ భాస్కర్, ఎమ్మెల్యేలు పల్ల రాజేశ్వర్ రెడ్డి, కౌశిక్ రెడ్డి, మాజీ ఎంపీ బోయినపల్లి వినోద్ కుమార్, మాజీ ఎమ్మెల్యే వొడితల సతీష్ కుమార్, ఎమ్మెల్సీలు తక్కలపల్లి రవీందర్రావు, పోచంపల్లి శ్రీనివాస్ రెడ్డి, బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్, మాజీ మంత్రులు, మాజీ ఎమ్మెల్యేలు, మాజీ ఎమ్మెల్సీలు, మాజీ కార్పొరేషన్ చైర్మన్లు పాల్గొన్నారు. సభాస్థలిని పరిశీలించిన అనంతరం హరీష్ రావు మాట్లాడుతూ తెలంగాణ అంటేనే బిఆర్ఎస్, బిఆర్ఎస్ అంటేనే తెలంగాణ. రైతుల కోసం కొత్త ప్రాజెక్టులు కట్టింది కెసిఆర్, ప్రభుత్వం ఉచిత విద్యుత్ వ్యవసాయానికి ఇచ్చింది కెసిఆర్ .కల్యాణ లక్ష్మి పథకం ఇచ్చింది కేసీఆర్ .ఇప్పుడున్న ప్రభుత్వం బాలింతలకు కిట్టు, కళ్యాణ లక్ష్మి పథకం రావట్లేదని ఆందోళన చెందుతున్నారని విమర్శించారు. మళ్లీ తెలంగాణకు మంచి రోజులు రావాలంటే రాబోయే రోజుల్లో బిఆర్ఎస్ పార్టీ అధికారంలోకి వస్తేనే అన్ని పథకాలు అమలు అవుతాయని పేర్కొన్నారు. గులాబీ పండుగ రజతోత్సవ సభకు రాష్ట్రవ్యాప్తంగా తరలిరావాలని కోరారు. వాలంటీర్లు క్రమశిక్షణ తో ట్రాఫిక్ అంతరాయం లేకుండా చూసుకొని సభకు వచ్చే వారికి సహాయం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో బిఆర్ ఎస్ రాష్ట్ర, జిల్లా, మండల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## రజతోత్సవ మహాసభను గులాబీ

# కార్యకర్తలు విజయవంతం చేయాలి

**-సంగెం మండల బీఆరెస్ పార్టీ అధ్యక్షులు పసునూరి సారంగపాణి**

సంగెం,ఏప్రిల్26(ప్రజాజ్యోతి):



నేడు జరిగే వరంగల్ ఎల్కతుర్తిలో నిర్వహించనున్న బీఆర్ఎస్ రజతోత్సవ(సిల్వర్ జూబ్లీ)మహాసభకు 33 గ్రామాల నుండి కార్యకర్తలు భారీ ఎత్తున తరలివచ్చి విజయవంతం చేయాలని బీఆరెస్ మండల పార్టీ అధ్యక్షులు పసునూరి సారంగపాణి అన్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..తెలంగాణ తొలి ముఖ్యమంత్రిగా కేసీఆర్ పదవీ బాధ్యతలు చేపట్టిన నాటి నుంచి తెలంగాణను అన్ని విధాలుగా అభివృద్ధి చేశారని కొనియాడారు.పెండింగ్ ప్రాజెక్టులను యుద్ధ ప్రాతిపదికన పూర్తిచేసి సాగుకు నిరంధించిన ముఖ్యమంత్రిగా పేరు సంపాదించారని అన్నారు.రైతుల కోసం రైతుబంధు,రైతు బరోసా ద్వారా అండగా నిలిచారని పేర్కొన్నారు.ఏది ఏమైనా నేడు జరిగే సిల్వర్ జూబ్లీ సభను విజయవంతం చేయాలని కోరారు

## నిరుద్యోగ యువత జాబ్ మేళాను

# సద్వినియోగం చేసుకోవాలి

**భూపాల పల్లి జిల్లా బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు**

**వెంపటి భువన సుందర్**

**గణపురం ప్రజాజ్యోతి ఏప్రిల్ 26**



నిరుద్యోగ యువత జాబ్ మేళాను సద్వినియోగం చేసుకోవాలని బోనసుందర్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భముగా మాట్లాడుతూ తెలంగాణా రాష్ట్ర ప్రభుత్వ పరిధిలోని టాస్క్ సంస్థ నిర్వహిస్తున్న జాబ్ మేళాలో పలు ప్రముఖ కంపెనీలు పాల్గొని, విద్యార్థులను బట్టి ఉద్యోగ అవకాశాలు కల్పిస్తాయని తెలిపారు. క్యూ ఆర్ కోడ్ లో రిజిస్ట్రేషన్ చేయించుకోని వారు ఈనెల 27వ తేదీన జయశంకర్ భూపాలపల్లి జిల్లా కేంద్రంలోని స్థానిక పుష్ప గ్రాండ్ కన్వెన్షన్ హాలులో నిర్వహించే జాబ్ మేళాలో సంబంధిత విద్యార్హత సర్టిఫికెట్ లతో నేరుగా హాజరై అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని వెంబటి బోనసుందర్ ఈ సందర్భముగా కోరారు.

## రామప్ప దేవాలయాన్ని సందర్శించిన

## మిస్ ఇండియా నందిని గుప్తా..

**ములుగు జిల్లా ప్రతినిధి (ప్రజా జ్యోతి):**



వచ్చే మే నెలలో హైదరాబాద్ లో మిస్ వరల్డ్ పోటీలు జరుగనున్న నేపథ్యంలో ములుగు జిల్లా వెంకటాపూర్ మండలంలోని పాలంపేట గ్రామంలో ఉన్న ప్రపంచప్రసిద్ధి చెందిన రామప్ప దేవాలయాన్ని శనివారం సాయంత్రం మిస్ ఇండియా నందిని గుప్తా సందర్శించారు.ఈ సందర్భంగా ఉమ్మడి జిల్లా టూరిజం శాఖ అధికారి శివాజీ మార్కెటింగ్ మేనేజర్ శ్రీనివాసరావు మిస్ ఇండియా నందిని గుప్తాకు పుష్పగుచ్చాలు అందజేసి స్వాగతం పలికారు.ఆలయ అర్చకులు హరీశ్ శర్మ, ఉమా శంకర్ లు వారికి స్వాగతం పలికి ప్రత్యేక పూజలు చేసి తీర్థ ప్రసాదాలు అందజేశారు. రామప్ప దేవాలయ శిల్ప కళా ప్రాముఖ్యతను టూరిజం గైడ్ గోరంట్ల విజయ్ కుమార్ వివరించగా శిల్పకళను చూసి ఆశ్చర్య పోయారు.సరిగమలు, నీటిలో తేలియాడే ఇటుకలు చిన్న రంధ్రాలను చూసి ఆనందించారు.అనంతరం ఆమె మాట్లాడుతూ.. రామప్ప దేవాలయాన్ని మరోసారి సందర్శించాలని పూర్తిగా చూడలేకపోయాను మరోసారి సందర్శించి రామప్ప గురించి పూర్తిగా తెలుసుకోవాలని అన్నారు. వారి వెంట తహశీల్దార్ గిరి బాబు,ఎస్సై జక్కుల సతీష్ టూరిజం,పోలీస్,పురావస్తు, రెవెన్యూ,దేవాదాయ శాఖల అధికారులు సిబ్బంది తదితరులు ఉన్నారు.

# యోగా సాధన శిబిరం ఫ్రొఫైల్ మోడల్ స్కూల్లో ప్రారంభం

**గణపురం ప్రజాజ్యోతి ఏప్రిల్ 26**

గణపురం మండల కేంద్రంలో మే 02 నుండి కిషోర్ యోగ సాధన శిబిరము గణపురం ఫ్రొబెల్ మోడల్ హై స్కూల్ గణపురం లో యోగా క్లాసులు ప్రారంభమవుతున్నది కావున 8 సంవత్సరంల నుండి15 సంవత్సరంలోపు పిల్లలకు మాత్రమే మంచి ఆరోగ్యం చదువులో మానసిక ఒత్తిడి నుండి బయటపడడం వ్యక్తిత్వ వికాసం చెడు అలవాట్లకు దూరంగా ఉండటం సమాజంలో ఉత్తమ పౌరునిగా తీర్చిదిద్దడం మా ఆదేశం కావున ఈ చక్కటి అవకాశాన్ని మీ పిల్లల ఉజ్వల భవిష్యత్తుకై ఈ సెల్ నెంబర్కు ఫోన్ చేయగలరు9705067585 కుమార్ యోగ ఇన్స్ట్రక్టర్ ఇంపాక్ట్ ట్రేట్కనర్ తెలిపారు.

# అమరులకు ఘనమైన నివాళులు

**పాలకుర్తి ఏప్రిల్ 26/ ప్రజా జ్యోతి**




ఇటీవల జమ్ము కాశ్మీర్లో జరిగిన ఉగ్రదాడిలో ప్రాణాలు కోల్పోయిన అమరులకు శనివారం ఘనమైన నివాళులు తెలిపిన ఎమ్మెల్యే యశస్విని రెడ్డి. అనంతరం వారు మాట్లాడుతూ ఉగ్రవాదం మన దేశానికి ఎదురు నిలిచే అతి పెద్ద ప్రమాదం. దేశ భద్రతకు ముప్పు వాటించే ఏదైనా చర్యను బలంగా నిరోధించాలని, దేశ విభజనను కోరే శక్తులకు కఠినంగా తగిన బుద్ధి చెప్పాల్సిన అవసరం ఉందన్నారు.దేశ భద్రతను మరింతగా బలోపేతం చేసుకోవడం అవసరమని కేంద్ర ప్రభుత్వం తీవ్రమైన చర్యలు తీసుకోవాలని అన్నారు. భారతదేశాన్ని అభివృద్ధి పథంలో ముందుకు నడిపించేందుకు ప్రతి ఒక్కరూ తమ పాత్రను పోషించాలి. శాంతి, సుస్థిరత, అభివృద్ధి కోసం అందరం కలసి కృషి చేయాలన్నారు.ఈ కార్యక్రమంలో మంత్రులు, ఎంపిలు, ఎమ్మెల్యే లు, ఎమ్మెల్సీలు, రాష్ట్ర కార్పొరేషన్ చైర్మన్లు, ప్రముఖులు, తదితరులు, ఉన్నారు.

## హనుమకొండకు చేరుకున్న పరకాల ప్రభ భండ్లు..

**స్వాగతం పలికిన దాస్యం..చల్లా..**

**హనుమకొండ జిల్లా ప్రతినిధి: ఏప్రిల్ 26, ప్రజాజ్యోతి**



రేపు ఎల్కతుర్తిలో జరగబోయే బిఆర్ఎస్ పార్టీ రజతోత్సవ మహాసభకు పరకాల నియోజకవర్గం గీసుగొండ, సంగెం మండలాల నుండి బయల్దేరిన ప్రభభండ్లు శనివారం రోజు సాయంత్రం హనుమకొండకు చేరుకున్న తరుణంలో మాజీ ఎమ్మెల్యేలు దాస్యం వినయ్ భాస్కర్,చల్లా ధర్మారెడ్డి స్థానిక బిఆర్ఎస్ నాయకులతో కలిసి కొబ్బరికాయలు కొట్టు ఘన స్వాగత పలికారు. ఈ సందర్భంగా బండ్లను నడుపుతూ కార్యకర్తల్లో ఉత్సాహాన్ని నింపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బిఆర్ఎస్ రజతోత్సవాన్ని ప్రజలు తమ ఇంటి పండుగల జరుపుకుంటున్నారని, రేపు జరగబోయే మహాసభకు మా పార్టీ శ్రేణులతో పాటు ప్రజలు స్వచ్ఛందంగా తరులుతున్నారని తెలిపారు. రేపటి సభతో కాంగ్రెస్ ప్రభుత్వ పతనం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు. దేశ చరిత్రలో కనివిని ఎరుగని విధంగా బిఆర్ఎస్ సభ జరుగుతుందన్నారు.

## మట్టి తవ్వకాలు ఆపివేయాలి, కాలనీవాసుల ఆందోళన

**శాయంపేట ఏప్రిల్ 26 ప్రజాజ్యోతి :**



మండలంలోని పత్తిపాక గ్రామంలో గత రెండు రోజుల నుండి ఊరు పక్కన ఎస్సీ కార్పొరేషన్ అసైన్డ్ భూమి నుండి టిప్పర్లతో మట్టిని సిటీకి తరలిస్తున్నారు. దీంతో కాలనీవాసులు టిప్పర్ల వేటుకు రోడ్డు పాడవుతుందని దుమ్ము ధూళి ఇళ్లల్లోకి చేరి వస్తువులపై పడుతుందంటూ దుమ్ము దూలితో కాలనీవాసులం అనారోగ్యానికి గురవుతామని మట్టి తరలిస్తున్న టిప్పర్లను ఆపి ఆవేదన వెల్లబుంచుకున్నారు. ఊరు పక్కనే పెద్ద ఎత్తున గుంతలు తీసి వదిలేసిన అనంతరం మూగజీవాలు మేత కోసం వెళ్లి అందులో పడి చనిపోతే దిక్కవరంటూ చర్చించుకుంటున్నారు. ఊరు పక్కన ఉన్న భూమిలో మట్టి తవ్వకానికి అధికారులు అనుమతులు ఎట్లా ఇచ్చారో అంటూ ప్రజలు చర్చించుకుంటున్నారు. ఇకనుండి మా రోడ్డు వైపు లారీలు నడవద్దంటూ ఆందోళనకు దిగారు. విషయం తెలుసుకున్న పోలీసులు అక్కడికి చేరుకొని టిప్పర్ లారీలు ఇకనుండి రావంటూ కాలనీ వాసులను శాంతింప చేశారు.

# భూ సమస్యల పరిష్కారానికి భూభారతి చట్టం..

**పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి**



**ఆత్మకూరు, ఏప్రిల్ 26 (ప్రజాజ్యోతి):**

భూ సమస్యల పరిష్కారానికి భూభారతి చట్టం దోహద పడుతుందని పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి తెలిపారు. శనివారం ఆత్మకూరు మండల కేంద్రంలో నిర్వహించిన భూ భారతి చట్టం పై అవగాహన కల్పించారు. ఈ సదస్సులో పాల్గొన్న ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి, హనుమకొండ జిల్లా కలెక్టర్ ప్రావీణ్య, తదితరులు పాల్గొన్నారు. భూ సమస్యలు పరిష్కరించేందుకు భూభారతి చట్టాన్ని రాష్ట్ర ప్రభుత్వం తీసుకువచ్చిందని పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి అన్నారు. హనుమకొండ జిల్లా ఆత్మకూరు మండల కేంద్రంలోని జివిఎస్ఆర్ ఫంక్షన్ హాలులో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం నూతనంగా తీసుకువచ్చిన భూభారతి చట్టంపై అవగాహన సదస్సును నిర్వహించారు. ఈ సందర్భంగా పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి మాట్లాడుతూ.. భూభారతి చట్టం ద్వారా భూ సమస్యలు పరిష్కారం అవుతాయని అన్నారు. గ్రామాల కూడలిలలో ఆ గ్రామంలోని రైతుల భూముల విస్తీర్ణం వివరాలు తెలియజేసే విధంగా ఫ్లెక్సీ ని ఏర్పాటు చేస్తారని అన్నారు. భూభారతి చట్టం ద్వారా పారదర్శకంగా భూ సమస్యలు పరిష్కారం అవుతాయన్నారు. ధరణి వచ్చిన తర్వాత కాస్తు కాలం తీసేయడంతో భూ సమస్యలు వచ్చాయని అన్నారు. రాష్ట్రంలో భూభారతి చట్టాన్ని నాలుగు మండలాల్లో పైలెట్ ప్రాజెక్టు కింద చేపట్టారని, ఈ చట్టంపై రైతులు ప్రజలకు అవగాహన సదస్సులను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. అవగాహన సదస్సులలో రైతులు ప్రజలు సూచించిన అంశాలను కూడా క్రోడీకరించి చట్టంలో పొందుపరిచి మరింత పటిష్టంగా చేసేందుకు చర్యలు చేపడుతుందన్నారు. మే ఒకటవ తేదీ నుండి 18వ తేదీ వరకు ప్రతి జిల్లాలోని ఒక మండలంలో పూర్తిస్థాయిలో మరొకసారి సర్వే జరుగుతుందని, హనుమకొండ జిల్లాలో నడికూడ మండలాన్ని ఎంపిక చేశారని తెలిపారు. ఇచ్చిన హామీల లో భాగంగా సన్నధాన్యానికి 500 రూపాయల బోనస్ ను ప్రభుత్వం అందిస్తుందని, రైతులకు 2 లక్షల రూపాయల రుణమాఫీ చేసిందన్నారు. రాష్ట్రంలో కొత్త రేషన్ కార్డులు, పెన్షన్లు ఇవ్వనున్నట్లు తెలిపారు. ఇది ప్రజా ప్రభుత్వమని, ప్రజల అభిప్రాయాలను ప్రభుత్వం గౌరవిస్తుందన్నారు. హనుమకొండ జిల్లా కలెక్టర్ ప్రావీణ్య మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రభుత్వం తీసుకువచ్చిన నూతన చట్టం భూభారతి గురించి రైతులు, ప్రజలకు అవగాహన కల్పిస్తున్నట్లు తెలిపారు. అవగాహన సదస్సు హాజరైన రైతులు ప్రజలు తమ తమ గ్రామాల్లో భూభారతి చట్టంలోని అంశాలను తెలియజేస్తూ అవగాహన కల్పించాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వం తీసుకువచ్చిన భూభారతి చట్టం ద్వారా వివిధ రకాల భూ సమస్యలు పరిష్కారం అవుతాయని అన్నారు. అవగాహన సదస్సులో ముందుగా రాష్ట్ర ప్రభుత్వం తీసుకువచ్చిన భూభారతి చట్టంలోని మార్గదర్శకాలను ఫోర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా ప్రదర్శించగా ఆ వివరాలను పరకాల ఆర్డిఓ డాక్టర్ నారాయణ రైతులు ప్రజలకు చదివి వినిపించారు. భూభారతి చట్టానికి సంబంధించిన అంశాలను ముద్రించిన కరపత్రాలను రైతులకు ప్రజలకు పంపిణీ చేశారు. మండలంలోని వివిధ గ్రామాల రైతులు, ప్రజలు భూ సమస్యల గురించి ప్రస్తావించగా వాటికి భూభారత్ చట్టంలోని మార్గదర్శకాలు ద్వారా పరిష్కారానికి ఉన్న మార్గాలను తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఆత్మకూరు వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ సునంద, స్థానిక తహసిల్దార్ జగన్మోహన్ రెడ్డి, పీఏసిఎస్ చైర్మన్లు, డైరెక్టర్లు, అధికారులతో పాటు వివిధ గ్రామాలకు చెందిన రైతులు ప్రజలు పాల్గొన్నారు.

# రాష్ట్ర ప్రజల ఆగౌరవ సభ..

**ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి**



**పరకాల ,ఏప్రిల్ 26 బీప్రజా జ్యోతి.**

నేడు జరిగే రాష్ట్ర ప్రజల ఆ గౌరవ రజతోత్సవ టిఆర్ఎస్ సభ అని ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి అన్నారు .శనివారం పట్టణంలోని స్థానిక ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో విలేకరుల సమావేశం నిర్వహించారు .ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ ఏర్పడిన నాటి నుండి నేటి వరకు టిఆర్ఎస్ అధినేత కేసిఆర్ ప్రజలను మభ్యపెట్టే కార్యక్రమాలను చేపట్టడం వారి నైజం అని అన్నారు .సోనియా గాంధీ దయతో తెలంగాణ రాష్ట్రానికి కృతజ్ఞతలు తెలుపుతూ కాంగ్రెస్ పార్టీలో విలీనం చేస్తామని చెప్పి మాయమాటలతో అధికారాన్ని చేపట్టి పదేళ్ల పాలనలో వేల కోట్ల ధనాన్ని దోచుకున్న దుర్మార్గ పాలకుడు అన్నారు. రాష్ట్ర విభజనలో మిగులు బడ్జెట్ తో ఉన్న రాష్ట్రాన్ని నేడు అప్పుల రాష్ట్రంగా చేసిన కెసిఆర్ ను ప్రజలు ఎన్ని సభలు పెట్టినా నమ్మరని ఎద్దేవా చేశారు .మిగులు బడ్జెట్ తో ఉన్న రాష్ట్రాన్ని కాలేశ్వరం ప్రాజెక్ట్ ,మిషన్ భగీరథ పేర్లతో కోట్ల రూపాయలను వృధా చేసి వందల కోట్లు దోచుకున్న కేసీఆర్ కుటుంబ పాలనను ప్రజలు తిరస్కరించిన మళ్లీ సభల పేరుతో ప్రజలను మోసం చేయడానికి వస్తున్నారని అన్నారు .టిఆర్ఎస్ పాలనలో ఏ కార్యక్రమం చేపట్టిన ప్రజలను నయవంచన చేయడమే కేసీఆర్ ధ్యేయమని అన్నారు .రాష్ట్రం ఏర్పడ్డాక మొదటి ముఖ్యమంత్రి దళితుడని ,ప్రతి దళితుడికి మూడెకరాల భూమి ,నిరుద్యోగునికి ఇంటికో ఉద్యోగం ,రైతులకు సబ్సిడీ పథకాలు ఎరువులు ఉచితమని చెప్పి ఏ ఒక్క సంక్షేమాన్ని అమలు చేయని ధృతరాష్ట్ర పాలకుడు కేసీఆర్ అని మండిపడ్డారు .నమ్మిన సిద్ధాంతానికి కట్టుబడి ఉన్న పాలకులను కార్యకర్తలను అనగదొక్కడమే టిఆర్ఎస్ పాలకుల నైజం అని అన్నారు .కెసిఆర్ కుటుంబ పాలనలో ఎవరు అడ్డు వచ్చినా వారి జీవితానికి భవిష్యత్తు ఉండనివ్వరని పలుమార్లు రుజువైందని అన్నారు .ఇప్పటికైనా ప్రజలు కెసిఆర్ ను నమ్మితే జీవితంలో మనం మోసపోవడం తప్ప రాష్ట్రం అభివృద్ధి చెందదన్నారు. కాంగ్రెస్ పాలనలో ప్రజలకు ఇచ్చిన ప్రతి సంక్షేమ పథకాన్ని కచ్చితంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి హయాంలో నెరవేర్చడం జరుగుతుందని ,కెసిఆర్ 10 ఏళ్ల పాలనలో నిరుపేదలకు ఏ ఒక్కరోజు సన్నబియ్యం ఇవ్వలేదని ,నేడు పేద ప్రజలు సుభిక్షంగా ఉండేందుకు రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సన్న బియ్యం పథకాన్ని తీసుకువచ్చి దేశంలోనే నంబర్ వన్ రాష్ట్రంగా అభివృద్ధి చేస్తున్నాడని అన్నారు. వందల కోట్ల తో ప్రపంచ దేశాలతో పెట్టుబడులు తీసుకొచ్చేలా రాష్ట్ర ముఖ్యమంత్రి కృషి చేస్తున్నాడని ,రాబోవు రోజుల్లో రాష్ట్రం మరింత అభివృద్ధి చెందుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు కొయ్యడ శ్రీనివాస్, ఆలయ కమిటీ చైర్మన్ రాజేశ్వరరావు, మార్కెట్ కమిటీ చైర్మన్ రాజిరెడ్డి ,నాయకులు పాడి కల్పన ప్రతాపరెడ్డి ,ఎర్రబెల్లి భాస్కర్ రెడ్డి ,మడికొండ సంపత్, సంతోష్ ,రఘుపతి గౌడ్ , చిన్నాల గోనాదు, తదితరులు పాల్గొన్నారు.